శ్రీ చవాన్ రెండు ప్రయోజనాలను సాధించేందుకు అమెరికా వెళ్లారు. వాటిలో ఒకటి భారత రక్షణశక్తిని పెంపొందించేందుకు తయారు చేసిన పంచవర్ష ప్రణాళికను అమెరికా ప్రభుత్వానికి వివరించి, ఆ ప్రణాళికకు కావలసిన విదేశీ ద్రవ్యాన్ని (రు. 650 కోట్లకు వైగా) అమెరికా ప్రభుత్వం నుండి పొందాలని; రెండు; వైమానికంగా భారత రక్షణ పటిమను పెంచే నిమిత్తం అమెరికా నుండి ఎఫ్. 104 రకం విమానాలను సంపాదించాలని. రక్షణమంత్రి శ్రీ చవాన్, అమెరికారక్షణమంత్రి మెక్నమారాతోనూ, తదితర అధికారులతో 10 రోజులపాటు జరిపిన చర్చలు ఈ రెండింటిపైనే కేంద్రీకృతమైనాయి. కాని పర్యవసానంగా మొన్న వెలువడిన అధికార ప్రకటనలో, భారత రక్షణకు సంబంధించిన పంచవర్ష ప్రణాళికకు తమవంతు సహాయం ఇంత ఇస్తామని అమెరికా హామీ ఇచ్చిన క్లేమీ లేదు; కాంగ్రెస్ ఆమోదానికి లోబడి 1965 లోకూడా ఇప్పటి స్థాయిలోనే సైనికసహాయంక్రింద గ్రాంటు ఇస్తామని, 1964-65 లలో అమెరికన్‌మార్కెట్‌లో ఆయుధాలు కొనుక్కునేందుకు పరపతి సహాయం ఇస్తామని మాత్రం అమెరికా చెప్పింది. ఇప్పటి స్థాయిలో అమెరికా గ్రాంటుగా ఇస్తున్న మొత్తం 6 కోట్ల డాలర్లు; ఈ యేడు పరపతిగా ఇవ్వదలచిన దెంతో తెలియదు. గాని అది 5 కోట్ల డాలర్లు ఉండి వచ్చని తెలుస్తున్నది. మధ్యలో ఏ అడ్డంకులు పెట్టకుండా ఏటేటా ఇంతమొత్తాన్ని అమెరికన్ కాంగ్రెస్ ఆమోదిస్తుందని అనుకున్నప్పటికీ, ఐదేళ్ల మీద ఇది 5, 250 కోట్లకు మించదు. అంటే ప్రణాళికకు కావలసిన 650 కోట్ల విదేశీ ద్రవ్యం లోనూ ఇంకా 400 కోట్ల వరకు లోటు ఉంటుంది. ఇలా ఉండగా ఏ టేటా తొమ్మిదవదలచిన సహాయం పొందడానికి మన రక్షణ పథకాలు, కార్యక్రమాలుఅన్నీ అమెరికా ప్రభుత్వ పరిశీలనకు పంపి వారి ఆమోదముద్ర పొందాలి; సహాయాన్ని ఏ విధంగా వినియోగించాలో, పరుసలి మొత్తంతో ఏయేరకాల ఆయుధాలు కొనుక్కోవాలో నిర్ణయించే అధికారంకూడా అమెరికాదే. ఇచ్చేది స్వల్పమే అయినా ఇన్నిరకాల షరతులు విధించడంమూలాన్నే భారత సైనిక శక్తి అభివృద్ధిపట్ల అమెరికాకు అట్టే ఆసక్తిలేదని అనిపిస్తుంది, దీనికి తగ్గట్టు మన విమానబలం అవసరాలు ఎరిగి ఉండికూడా ఎఫ్ 104 రకం విమానాలను సప్లై చేయడానికి నిరాకరించింది; మనకు వద్దనికోరాని ఎఫ్ 5 ఎ, ఎఫ్ 6 ఎ రకం విమానాలు కొనుక్కోమని సలహా ఇచ్చింది.

ఆసియాలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యాలకు పెట్టనికోటగా భారత దేశం నిలవాలని, కమ్యూనిస్టు చైనా దురాక్రమణను ఎలువరించగల దేశం భారతదేశమేనని చెబుతూవచ్చిన అమెరికా, ఆచరణలో హడావిడిగా ఆయుధసహాయాన్ని ఉరికించి తోడ్పడిన అమెరికా, దీర్ఘకాల ప్రాతిపదికపై మన రక్షణశక్తి పెంపొందించే విషయంలో ఇంత ఉదాసీనంగా ఎందుకు తయారైందో బోధపడదు. చైనా మల్లీ దాడికి పూనుకోదు గాబట్టి భారతదేశానికి రాగల ప్రమాదమేమీ లేదని, అంత ప్రమాదమే వస్తే, కమ్యూనిజంనుండి ప్రపంచాన్ని రక్షించే విస్తృత వ్యూహంలో భాగంగా అమెరికా యే రంగంలోకి దిగవచ్చని కొన్ని ఆలోచనలు ప్రబలడమే అమెరికా ఈ ఉదాసీనతకు కారణమై ఉంటుంది. అమెరికా అభిప్రాయాలేమైనా, మనదృష్టిలో మాత్రం ఇవి చాలా దారపాటు ఆలోచనలు. భారత్‌కు చైనా దండయాత్ర ప్రమాదం 1962 అక్టోబర్‌కు ముందు ఎలా ఉన్నదో, ఇప్పుడూ అలాగే ఉంది; కొలంబో ప్రతిపాదనల పట్ల చైనా ధోరణిని బట్టిగాని, సరిహద్దులలో భారీ ఎత్తున సైన్యాలు సమీకరిస్తుండాన్ని బట్టిగాని, మళ్లా దండయాత్ర జరగదన్న హామీ లేదు. విస్తృతవ్యూహంలో భాగంగా అమెరికా రంగంలోకి దిగాలన్నదం భారత్‌కేగాదు ప్రపంచం మొత్తానికిప్రమాదకరం.అయినా 40 కోట్ల జనభాగల విశాల దేశం చైనా దురాక్రమణ కిప్పికొట్టడానికి కృతనిశ్చయమై ఉన్నప్పుడు, సర్వసిద్ధాలా వారికి సహాయపడడమే ఉత్తమమార్గం కదా!

కాగా ఇప్పటికైనా అమెరికా ప్రభుత్వం భారత ప్రజల మనస్తత్వాన్ని, భారత రక్షణావసరాలను గ్రహించి కావలసిన సహాయం చేయడం మంచిది. దురదృష్టవశాత్తు నెహ్రూ వ్యక్తిగతకారణంగా సంప్రదింపులు ఆగిపోయినా ఇది అంతం కాలేదు; ఉభయదేశాల రక్షణ మంత్రులు తిరిగి సంప్రదింపులు కొనసాగించాలనే నిర్ణయించుకోవడం కొంత మేలు.

ఇద్దరిమృతి : ఒకనికి గాయాలు

జమ్ము, జూన్ 9 : ఇక్కడకు 30 మైళ్ళ దూరంలోవున్న ఝూనార్ అనేచోట భారత పరిమాణు గనీ (కు పాకిస్తానీలకు జరిగినపోరాటంలో ఇద్దరు పాకిస్తాన్ పౌరులు మరణించారు. ఒక పాకిస్తానీ రేంజర్ కు దెబ్బ తగిలాయి.

పశువులను దొంగతనంగా తోలుకుపోవడానికి పాకిస్తానీయు వచ్చారని, అప్పుడు భారత్ పౌరులు వారిని నిరాకరించారనీ, అప్పుడు వారి మధ్య పోరు జరిగిందనీ తెలుస్తున్నది.

భారతీయులకు ఇందులో ఎటువంటివ్యక్తిగతమేమీ లేదు.

సంయుక్త సోషలిస్టు పార్టీ అవతరణం

పి. ఎస్. పి; సోషలిస్టు పార్టీలు విలీనమై ఏర్పడిన కొత్త పార్టీ : అధ్యక్షుడుగా ఎస్. ఎం. జోషీ ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 7 : ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీల జాతీయ తాత్కాలిక సంఘాలు నేడు ఇక్కడ సమావేశమై, సంయుక్త సోషలిస్టుపార్టీకి-పి. ఎస్. పి. సోషలిస్టుపార్టీలు విలీనమై ఏర్పాటు చేసుకున్న పార్టీ-శ్రీ ఎస్. ఎం. జోషిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నాయి.

కొత్తపార్టీ శ్రీ రాజ్ నారాయన్ (పదాన కార్యదర్శిగానూ, శ్రీ యుతులు (పేమ్‌భాసిన్, మధేంద్రమోహన్, వానుదేవ్‌సింగ్ సంయుక్త కార్యదర్శులుగానూ ఎన్నికయ్యారు.

నిన్న జరిగిన ఉభయపార్టీల జాతీయ తాత్కాలిక సంఘాల సమావేశంలో కొత్తపార్టీ పేరు నిర్ణయమైంది.

"మనిషిని మనిషి, రాజ్యాన్ని రాజ్యం సాంఘికంగాను, లౌకికంగాను, ఆర్థికంగాను కొల్లగొట్టకుండా ఉండే సోషలిస్టు సమాజాన్ని (ప్రజాస్వామిక, శాంతియుత పద్ధతుల ద్వారా సాధించాలని మాతనపార్టీ లక్ష్యంగా నిర్ణయించుకున్నది.

కొత్తపార్టీ "శాంతియుతంగా విప్లవవర్గ పోరాటాలను, సామూహిక ఉద్యమాలను, (ప్రభుత్వ ధిక్కారోద్యమాలను నిర్వహించగలదనీ, నిర్మాణాత్మక కృషిని (ప్రోత్సహించగలదనీ, అన్ని రకాల అన్యాయాలను నిర్మూలించే నిమిత్తం పార్లమెంటరీ పద్ధతులద్వారా రాజకీయ అధికారం సంపాదించడానికి (ప్రయత్నించగలదని"నీ కూడా, దాని లక్ష్యాలను వివరిస్తూ వెలువడిన (ప్రకటన పేర్కొన్నది.

సమావేశాలకు జాతీయతాత్కాలిక సంఘం సభ్యులే నాక, పెజంట్, అండ్ వర్కర్స్‌పార్టీ (ప్రతినిధులు శ్రీయుతులు దాక్షాదేశాయ్, ఉదమ్‌రావు పాటిల్ కూడా హాజరయ్యారు.

నూతన పార్టీలో విలీనం కావడానికి ఆంగీకరించవలసి దని, ఈ నిర్ణయాన్ని పార్టీ మహాసభచేత ఆమోదింపజేయవలసిందనీ, తమ పార్టీ కేంద్ర సంఘానికి సలహాలివ్వగలమని పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ (ప్రతినిధులు అన్నారు.

ఈలోగా పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ కొత్తపార్టీ జాతీయ తాత్కాలికసంఘం కార్యకలాపాలతోనూ, దాని ఉపసంఘాల కార్యకలాపాలతోనూ సంబంధం ఉండాలని నిర్ణయించడమైనది.

కొత్తపార్టీ కింద, ఎన్నికలవిషయం పనులుకూడా తాత్కాలికసంఘం ఒక అంగీకారానికి వచ్చింది.

కొత్త పార్టీ పార్లమెంటరీబోర్డు

సంయుక్త సోషలిస్టుపార్టీ తాత్కాలిక సంఘం దిగువ సభ్యులతో కేంద్ర పార్లమెంటరీబోర్డును నియమించింది: శ్రీయుతులు ఎస్. ఎం. జోషీ, (పేమ్ భాసిన్, హెచ్. వి. కామత్, మణిరాయ్ వ్యాస్, రాజ్‌నారాయణ్, బద్రీ విషాల్ పిట్టీ, ఫిరోజ్ అన్సారీ.

పార్టీ ముసాయిదా నిబంధనావళిని తయారు చేసేందుకు, హింద్ మజ్దూర్ సభ, హింద్ మజ్దూర్ పంచాయత్‌ను పిలిచి చేసుకునేందుకు (ప్రయత్నించడానికీ, విధాన (ప్రకటన ముసాయిదా లయారికి సరో మూడు ఉప సంఘాలనుకూడా తాత్కాలిక సంఘం నియమించింది.

పార్టీ ముసాయిదా సిద్ధమవాలని తయారికి నిర్మించిన సంఘంలో శ్రీయుతులు పిట్టీ, దండ్వాటే విధాన (ప్రకటన ముసాయిదా తయారికి నిర్మించిన సంఘంలో శ్రీయుతులు మధుకర్ దియ్, శిశిర్‌కుమార్, నాథ్ పాయ్, ముకుట్ బిహారీలాల్, రోబిరాయ్ సభ్యులుగా ఉన్నారు.

నలుగురు పార్లమెంటు సభ్యులు వ్యతిరేకత

కొత్తగా నిర్మాణమైన సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ తాత్కాలిక సంఘంలో చేరాలంటూ (ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని తాము ఆమోదించలేకపోయామని పార్లమెంటులోని నలుగురు పి. ఎస్. పి. సభ్యులు నేడు (ప్రకటించారు.

శ్రీయుతులు ఎం. ఎస్. గురుపాదస్వామి, జక్కల్ మెహెరా, చంద్రశేఖర్, రాజేంద్ర నాథ్ బారువా ఈ (ప్రకటన చేశారు. కొత్త పార్టీతో సంబంధం పెట్టుకోవటం తమకు ఇష్టం లేదనికూడా వీరు తెలియజేశారు.

శ్రీ శాస్త్రికి తులసిగిరి శుభాకాంక్షలు

మాస్కో, జూన్ 9 : పరస్పర సమ్మతికై నిర్మించబడిన ఉభయదేశాల సుస్నేహాన బలాలు విశ్వసంతంగా అభివృద్ధి చెందుతూ ఉండగలవని, అని నమ్మకాన్ని యివ్వగలవని నిశ్చయిస్తున్నామని రష్యా (ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ భారత (ప్రధాని శ్రీ శాస్త్రికి తెలుపుతూ పంపిన్నట్టు నేడు 'టాస్' వార్తాసంస్థ (ప్రకటించింది.

శ్రీ క్రుశ్చేవ్ శ్రీ శాస్త్రిపేరిట ఒక ఉత్తరం వ్రాశారు.

'గొప్ప రాజకీయ వేత్తయైన శ్రీ నెహ్రూ శాంతి, అభ్యుదయాలకు నంబంధించిన ఏ ఆశయాలకు తమ జీవితాన్నంతా అంకితం చేశారో ఆ ఆదర్శాలను సాధించటానికి కృషి చేయటం మహోత్కృష్టమైన మహాకార్యం' అని శ్రీ క్రుశ్చేవ్ తమ లేఖలో పేర్కొన్నారు.

నేపాల్ (ప్రధాని హామీ

నేపాల్ (ప్రధాని టంకర్ తులసిగిరి, ఉభయదేశాల సంబంధాలను పటిష్టం చేయటంలో నేపాల్ (ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ యిస్తూ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి సందేశం యిచ్చారు. ఆయన శ్రీ శాస్త్రి (ప్రధాని పదవిని చేపట్టినందుకు శుభాకాంక్షలను తెలియచేశారు. నెహ్రూ వారసుని సమస్య (ప్రకటనీయమైన పద్ధతిలో సాధించి పరిష్కరించబడినందుకు, భారత నాయకత్వం శ్రీ శాస్త్రివంటి సమర్థుని చేతులలో పడినందుకు శ్రీ తులసిగిరి సంతోషాన్ని (ప్రకటించారు.

నెహ్రూకు జోహార్లు

కామన్సుసభలో సభ్యుల సూచనలు

లండన్ జూన్ 9 : బ్రిటిష్ పార్లమెంటులో శ్రీ నెహ్రూకు జోహార్లు అర్పించే నిర్ణయం జరగనందుకు కార్మికపక్షం సభ్యులు నేడు కామన్సుసభలో తమ అభిప్రాయం తెలుపుతూ బాధపడ్డారు.

అందుకు సమాధానంఇస్తూ బ్రిటిష్ (ప్రధాని సర్ హ్యూమ్, తాము, (ప్రధాని ఉపనాయకుడు శ్రీ జార్జి బ్రౌన్-శ్రీ నెహ్రూ అంత్యక్రియలకు హాజరై నామని, బ్రిటిష్ పార్లమెంటు, బ్రిటిష్‌జాతి సామ్రాజ్యాలను (నకటించడానికి అది ఉన్నతమైన మార్గమని చెప్పారు.

కెనడాకు 20 సంవత్సరాలు (ప్రధాన మంత్రిగావున్న శ్రీ మెకంజీకింగ్ చనిపోయినప్పుడుగూడా బ్రిటిష్ పార్లమెంటుజోహార్లు అర్పించలేదని, అది సామాన్యుల పద్ధతి అనిగూడ ఆయన విశదంచేశారు.

[రాజ్యాధినేతలు పోయినప్పుడు మాత్రమే బ్రిటిష్ పార్లమెంటు జోహార్లు అర్పిస్తుంది.]

శ్రీ నెహ్రూను అంతా కామన్‌వెల్త్ (ప్రధానులలో అగ్రేసరుడని వర్ణించివున్నారని, శ్రీ నెహ్రూ (ప్రపంచ మహా నాయకులలో ఒకరని, అయినా, ఆయనకు బ్రిటిష్ పార్లమెంటు అధికారికంగా జోహార్లు అర్పించక పోవడం ఉచితంగాలేదని శ్రీమతి జెన్నీ లీ అన్నారు.

అప్పుడు (ప్రధాని సర్ హ్యూమ్ ఇట్లా అన్నారు: ముందు ముందు ఈ జోహార్లు అర్పించడం సమస్యగుర్తొస్తే నేడు (ప్రతిపక్ష నాయకునితో చర్చిస్తాను. కామన్‌వెల్త్ (ప్రధానులకు జోహార్లు అర్పించడం ఆచారం జరగాలని అనుకుంటే, ఆ మర్యాద అట్టి (ప్రధాను లందరిపట్లను పాటించబడవలసి వుంటుంది."

'ఎందుకు జరగకూడదు?' అని అప్పుడు కార్మికసభ్యులు కొందరు అన్నారు.

అటువంటి సంప్రదాయాన్ని ఏర్పాటు చేయడం మంచిదేనని కార్మికపక్షం నాయకుడు శ్రీ విల్సన్ అన్నారు. (ప్రధానితో మంతనాలకు ఆమోదించారు.

లఘుపరిశ్రమలకు ముడిసరుకు సప్లయి

దిగుమతి లైసెన్సుల జారీకి రు 50 లక్షలు

న్యూఢిల్లీ, జూన్ 9: గ్రామీణ పారిశ్రామికాభివృద్ధిని (ప్రోత్సహించే ఉద్దేశ్యంతో గ్రామీణ (ప్రాంతాల్లోని లఘు పరిశ్రమలకు కావలసిన ముడి సరుకులకు దిగుమతి లైసెన్సులు జారీ చేయటానికి రు 50 లక్షలు కేటాయించాలని పరిశ్రమల శాఖ నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

ఈ పథకంక్రింద 15 వేల జనభాకు మించని పెద్ద గ్రామాలు చిన్న చిన్న పట్టణాలకు (పాధాన్యం (ప్రత్యేకంగా కేటాయించబడుతుంది. గ్రామీణ పారిశ్రామిక కేంద్రాల స్థాపనకు జూన్ 15 వరకు కేంద్రపరిశ్రమల శాఖ దరఖాస్తులు స్వీకరిస్తుంది.

ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా, హైదరాబాద్‌లోని లఘు పరిశ్రమల సేవా కేంద్రాలు, ఈ పథకంకింద, ముడిసరుకుల సంపాదనకు సంబంధించిన పనులను ఆయా రష్ట్రాల (ప్రభుత్వాల ఉద్యోగులకు బోధించటానికి శిక్షణ తరగతులు నిర్వహిస్తాయి. పతి రష్ట్రానికు దాదాపు పదిమంది ఉద్యోగులు శిక్షణకు పంపవలసి ఉంటుంది.

హైదరాబాదులోని లఘుపరిశ్రమల సేవా కేంద్రం, ఆంధ్రప్రదేశ్, మైసూర్ ఉద్యోగులకు శిక్షణ యిస్తుంది.

కేంద్రంలో ఆంధ్ర (ప్రతినిధులు

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య హర్షం

("ఆంధ్రపత్రిక" (ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10: "ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర మంత్రివర్గంలో రెండు స్థానాలు లభించడం ఆనందదాయకంగావుంది" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసభ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు చెప్పారు.

శ్రీ బ్రహ్మయ్య ఇంకా ఇలా అన్నారు: "మనకు నాయకుడుగావున్న శ్రీ సంజీవరెడ్డి కేంద్ర మంత్రివర్గంలోకి చెళ్లడము మనకు లాభదాయకము. (ప్రతిష్టాకరము, శ్రీ నెహ్రూ నడిచినమార్గాన్ని నడుస్తామని కేంద్ర (ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి హామీనివ్వడం సంతోషకరము వారు మన దేశీయులు మాత్రమేకాక, విదేశీయుల శుభాకాంక్షలనుగూడా అందుకున్నారు. అదే వారి గొప్పతనము. శ్రీమతి ఇందిరాగాంధి కూడా మంత్రివర్గంలో చేరడం సంతోషము. ఆంధ్రకు రెండు సహాయమంత్రిపదవులుకూడా రావడము ఆంధ్రకు సముచితస్థానము లభించడము సంతోషకరము."

బడుగుదేశాల అభివృద్ధికి పారిశ్రామికదేశాల తోడ్పాటు

జాతీయాదాయంలో 1% ఇవ్వాలని (ప్రపంచ వ్యాపారమహాసభ సిఫార్సు

జినీవా, జూన్ 9: పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలు, తమ జాతీయ ఆదాయంలో ఒక శాతం లభివృద్ధి సహాయనిధికి కేటాయించాలని (ప్రపంచ వ్యాపార అభివృద్ధి వ్యవహారాల మహాసభ తీర్మానించింది. అర్థిక నిపుణులు సమావేశం తీర్మానించింది. అర్థిక నిపుణులు సమావేశం తీర్మానించిన మరో 26 సిఫార్సులను గూడా యీ సమావేశం ఆమోదించింది.

ఒక (ప్రత్యేకం. విదేశీయులాన్ని తిరిగి చెల్లించటానికి సులభమైన పరిస్థితులు నిర్వాటు అవసరమన్న సిఫార్సు ఓటింగులో నిమిత్తం లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించబడ్డది.

(ప్రతిదేశాలకు చేసే అర్థికసహాయానికి రాజకీయ, అర్థిక, సైనిక తదితర షరతులతో (ప్రమేయం ఉండరాదని, యింకా సిఫార్సు 89-1 వోట్ల తో ఆమోదించబడ్డది. 26 దేశాలు తటస్థంగా ఉండిపోయాయి.

శాస్త్రి మంత్రివర్గం సుస్థిరత

-భంగంరాదని ఢిల్లీవర్గాల అభిప్రాయం

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 10; భారత (ప్రధానమంత్రిగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నిస్సందేహంగా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీమతి ఇందిరాగాంధీ ఒక్కరు మినహా మిగతా మంత్రిమండలి సభ్యులందరూ గూడా (ప్రమాణం స్వీకరించారు.

లాబీలోను, తెరవెనుక కారిడార్లలోను జరిగిన సంప్రదింపుల ఫలితంగా యీ మంత్రివర్గం ఏర్పడ్డది. ఈ వర్గాల్లో శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరాగాంధీ కీలకపాత్రలను నిర్వహించారు. సాధ్యమైనంతవరకు కాంగ్రెస్ సంస్థలో సర్దుబాటు అర్థించలేదని, అది సామాన్యుల పద్ధతి అనిగూడ ఆయన విశదంచేశారు.

రాష్ట్రపతి పరిస్థితులు పోయినప్పుడు మాత్రమే బ్రిటిష్ పార్లమెంటు జోహార్లు అర్పిస్తుంది.

శ్రీ నెహ్రూను అంతా కామన్‌వెల్త్ (ప్రధానులలో అగ్రేసరుడని వర్ణించివున్నారని, శ్రీ నెహ్రూ (ప్రపంచ మహా నాయకులలో ఒకరని, అయినా, ఆయనకు బ్రిటిష్ పార్లమెంటు అధికారికంగా జోహార్లు అర్పించక పోవడం ఉచితంగాలేదని శ్రీమతి జెన్నీ లీ అన్నారు.

అప్పుడు (ప్రధాని సర్ హ్యూమ్ ఇట్లా అన్నారు: ముందు ముందు ఈ జోహార్లు అర్పించడం సమస్యగుర్తొస్తే నేడు (ప్రతిపక్ష నాయకునితో చర్చిస్తాను. కామన్‌వెల్త్ (ప్రధానులకు జోహార్లు అర్పించడం ఆచారం జరగాలని అనుకుంటే, ఆ మర్యాద అట్టి (ప్రధాను లందరిపట్లను పాటించబడవలసి వుంటుంది."

'ఎందుకు జరగకూడదు?' అని అప్పుడు కార్మికసభ్యులు కొందరు అన్నారు.

అటువంటి సంప్రదాయాన్ని ఏర్పాటు చేయడం మంచిదేనని కార్మికపక్షం నాయకుడు శ్రీ విల్సన్ అన్నారు. (ప్రధానితో మంతనాలకు ఆమోదించారు.

జగ్‌జీవన్‌రామ్ కోసం (ప్రయత్నం జరగలేదు

శ్రీ శాస్త్రికి యింకో పోటీవారుడుగా బాధించబడిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ విషయంలో, ఆయన పేరును ఎన్నడైనా ఆలోచించటంగాని, మంత్రివర్గంలో ఆయన పేరును చేర్చటానికిగాని ఎన్నడూ (ప్రయత్నం జరిగిఉండలేదు. కొందరు బీహార్ (ప్రతినిధులు ఆయనకోసం (ప్రయత్నించినమాటమాత్రం నిజం. నిన్న (ప్రకటించబడిన మంత్రివర్గాన్ని పరిశీలించినప్పుడు, (ప్రతిభకు, మెజారిటికి రెంటికీ అవకాశం కల్పించబడ్డట్లు స్పష్టపడుతుంది వెనుకా పాయామలో కీలక (ప్రాయమైన శాఖలను దాక్షిణ్యాత్యులు వాడగట్టి చేసుకున్నారన్న అపవాదు యిప్పుడు తొలగించబడ్డది. మంత్రివర్గ నిర్మాణం తీరుచూస్తుంటే, దక్షిణాది వారి ఆంధ్ర, మద్రాసు, మైసూర్-మద్రాసు పూర్తిగా మినహాయింపబడలని తోస్తున్నది. శాస్త్రి, ఇందిరాగాంధీ, జ్యోతిబసు, ఉత్తరప్రదేశ్ వారు కనబడుతున్నారు. పార్లమెంటరీపార్టీలో ఉత్తరప్రదేశ్ ఓటర్లు వారికి పే ఉండిరి-రి పశ్చిమ బెంగాల్ నాయకుడు అతుల్ ఘోష్ మద్దతును పురస్కరించుకొని అశోక్‌సేన్, కిదీర్‌లను ఉంచటం జరిగింది.

శ్రీ యుతులు చవన్, పాటిల్‌లద్వారా మహారష్ట్రకు ప్రాధాన్యం లభించింది. ఇక జగ్‌జీవన్‌రామ్ తో పాటు పోటీదారులు ఇద్దరు బీహారీలు, అదేవిధంగా మొరార్జీకి వ్యతిరేకంగా అభిప్రాయాన్ని కూడగడుతున్నారు యిద్దరు గుజరాతీలు ఉన్నారు. మొరార్జీ కలుసుకోవటంగా దేశాయ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బరిస్సాలు పక్కచెదరకుండా అట్లాగే ఉన్నాయి. కాంగ్రెసులోని వారి (ప్రతిపక్షులు బయటివారి (ప్రభావానికి ఎంతగా లోబడినా శాస్త్రి మంత్రివర్గానికి నిజమైన (ప్రమాదం తెచ్చేసామర్థ్యం ఏదీ ఉండదు. కాంగ్రెస్‌సంస్థ మహారథి శ్రీ కామరాజ్, శాస్త్రికి పెట్టనికోటగా ఉంటూ ఆయనను ముఖ్యంగా బలపరుస్తున్నారు. ఇక ఇందిరాగాంధీ ఉన్నారంటే ఆమె అంతస్తు ముఖ్యంగా తండ్రి మరణాంతరం పెరిగింది. కాబట్టి శాస్త్రి మంత్రివర్గానికి లమే కొంతవరకు ఆమోదబలాన్ని చేకూర్చగలదనే భావించవచ్చు. నిచిత్రంగా మంత్రివర్గాల ఏర్పాటు సందర్భంలో మధ్య సామరస్య సాధనకే ఈ సమావేశం ఉద్దేశించబడినది. కేంద్ర నిటిపారుదల శాఖపై (ప్రత్యేకం పెత్తనం నిర్వహించిన కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇప్పుడు ఆదేశాఖలో సహాయ మంత్రి అయి శ్రీ దాసప్ప కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి అయిన తర్వాత జరుగుతున్న సమావేశమిది.

శ్రీ వి. సి. సుబ్బారెడ్డి 25 26 తేదీలలో శ్రీ వరిగిరి జరిగే వరద నిరోధక మండలి మంత్రివర్గ (ప్రతినిధి సంఘ సమావేశంలో పాల్గొంటారు. 27 కు హైదరాబాదు వస్తారు.

ఎట్టి పరిస్థితులలోగాని ఇప్పటికే ధైర్యం తప్పి అంధ్రుల హక్కులు రాజీపరిచ ఎంత మాత్రం దెబ్బతినరాదని, ఆంధ్ర (ప్రభుత్వ (ప్రతినిధులు అందుకు కృషి చేయగలరని ఆంధ్ర (ప్రజానీకం ఆశిస్తున్నది.

నదీజలాల వివాదం: ఢిల్లీలో సమావేశం

19 న ఏ. సి. సి. (ప్రమాణం

("ఆంధ్రపత్రిక" (ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10: ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. మంత్రి (శ్రీ) ఏ. సి. సుబ్బారెడ్డి కృష్ణా-గోదావరి నదీజలాల వివాదానికు సంబంధించిన రాష్ట్రాల (ప్రతినిధులను కేంద్ర (ప్రభుత్వం ఢిల్లీలో 20 వ తేదీన సమావేశ పరిచే సందర్భంలో 19 న బయలుదేరి విమానంలో ఢిల్లీ వెళుతున్నారు. కేంద్ర (ప్రభుత్వం యిచ్చిన అర్థాంతరిక పరిష్కారాన్ని మైసూరు ముఖ్యమంత్రులు (పశ్నిస్తూ దావాకు వివాదాస్పద సమస్యగా చేసారని ఆంధ్రరాష్ట్రంలో ఆయా రాష్ట్రాల మధ్య సామరస్య సాధనకే ఈ సమావేశం ఉద్దేశించబడినది. కేంద్ర నిటిపారుదల శాఖపై (ప్రత్యేకం పెత్తనం నిర్వహించిన కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇప్పుడు ఆదేశాఖలో సహాయ మంత్రి అయి శ్రీ దాసప్ప కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి అయిన తర్వాత జరుగుతున్న సమావేశమిది.

శ్రీ వి. సి. సుబ్బారెడ్డి 25 26 తేదీలలో శ్రీ వరిగిరి జరిగే వరద నిరోధక మండలి మంత్రివర్గ (ప్రతినిధి సంఘ సమావేశంలో పాల్గొంటారు. 27 కు హైదరాబాదు వస్తారు.

ఎట్టి పరిస్థితులలోగాని ఇప్పటికే ధైర్యం తప్పి అంధ్రుల హక్కులు రాజీపరిచ ఎంత మాత్రం దెబ్బతినరాదని, ఆంధ్ర (ప్రభుత్వ (ప్రతినిధులు అందుకు కృషి చేయగలరని ఆంధ్ర (ప్రజానీకం ఆశిస్తున్నది.

(ప్రధాని రేడియో (ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 10: (ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రేపు రాత్రి 8-30 కు (జూన్ (1) ఆకాశవాణిలో (ప్రసంగిస్తారు. ఆ (ప్రసంగంలో అన్ని కేంద్రాల ద్వారా (ప్రసారం చేయబడుతుంది.

దేశంలో పలుప్రాంతాలలో నెహ్రూ చితాభస్మ నిమజ్జనం

భారత (ప్రియతమ నాయకునకు లక్షలాది (ప్రజల అంతిమ జోహార్లు

న్యూఢిల్లీ, జూన్ 9: శ్రీ నెహ్రూ చితాభస్మాన్ని పండుగనాడే బోగ్గంగర్ అనే చోట నిన్న కలిపారు. ఇది 'లేక్ 3 మైళ్ళ దూరంలో వుంది.

లడాఖ్ ఉత్తరాలూ కుశక్ బకుళ చితాభస్మ పాత్రను నిన్నఉదయం 'లేక్'కు తీసుకువచ్చారు. ఈ భస్మ నిమజ్జనాన్ని వేలాది (ప్రజలు దర్శించారు. మంత్రులు పుష్పాలు వర్షించబడుతూ వుండగా, (ప్రార్థనలు జరుగుతూ వుండగా, చితాభస్మ నిమజ్జనం జరిగింది.

మణిపూర్‌లో

ఇంఫాల్, జూన్ 9: జవహర్‌లాల్ నెహ్రూకు మణిపూర్ నిన్న అంతిమ జోహార్లు అర్పించింది. శ్రీ నెహ్రూ చితాభస్మ పాత్రను ఊరేగింపుగా నంబాల్, నాగానదుల సంగమంవద్దకు తీసుకువెళ్లారు. ఊరేగింపులో వేలకొద్ది జనం పాల్గొన్నారు. నంబాల్, నాగానదుల సంగమదేశంలో చితాభస్మ నిమజ్జనాన్ని (ప్రజలంతా తిలకించారు.

చితాభస్మ పాత్రను (ప్రజల దర్శనం చేసుకునేందుకు ముఖ్యమంత్రి ఇంఫాల్‌వుంచారు. అచ్చటినుండే ఊరేగింపు (ప్రారంభమైంది. చితాభస్మ పాత్రను పల్లకీలోపెట్ట

అమెరికాలో నెహ్రూ స్మృతికి శ్రద్ధాంజలి

ఖాంట్ ప్రభృతుల జోహార్లు

న్యూయార్క్, జూన్ 7:

న్యూయార్కులో యూనిటేరియన్ కమ్యూనిటీ చర్చిలో ఈవేళ ఉదయం శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించడం కోసం సుమారు వెయ్యిమంది దౌత్యవర్గ ప్రతినిధులు, ప్రముఖాధికారులు, వ్యాపారస్థులు, భారతీయులు హాజరయినారు.

ఈ చర్చిలో జరిగిన ప్రార్థనలలో పక్క రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యు థాంట్, శ్రీ వి. వి. వరదాచారి, యూనిటేరియన్ చర్చి మతాధికారి డొనాల్డ్ హారింగ్టన్ పాల్గొన 20 వ శతాబ్దిలో శ్రీ నెహ్రూ మానవజాతికి చేసిన సేవలను గురించి ఆయన ప్రతిభా హృదయ వైశాల్యాలను గురించి ప్రశంసించారు.

ప్రత్యేక మతముద్రలేని ఈ ప్రార్థనలు టాగూరు రచించిన 'నా బాల్యం సంస్మరిస్తాను.' అన్న గీతితో ప్రారంభమయ్యాయి ప్రార్థనలు పోలనీలేని రచించిన 'జీవితం దుఃఖమయమయినా విచారించకు' అన్న గీతంతో పరిసమాప్తమయ్యాయి. డొనాల్డ్ హారింగ్టన్ బుగ్వేద మంత్రాలతో ప్రార్థనలు ముగించారు.

ఈసందర్భంలో శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ శ్రీ యూథాంట్ ఇలాగన్నారు.

'శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మహనీయవ్యక్తి మాత్రమే కాదు. గొప్ప వజ్రములు కూడ. పాశ్చాత్యదేశాలకు మేధాసంపత్తి, ప్రాచ్యదేశాల నిజత్వములు, నిజాయితీకూడా ఆయన తమలో మేళవించుకొన్నారు. ప్రపంచచరిత్ర పుటలద్వారా ఆయన మానవాళికి గొప్ప సేవలు జరిపారు. 20 వ శతాబ్దిలో ప్రెడెజన్ బాల్ భీకరత్వంలో క్రమేణా ఎదుర్కొంటున్న సమస్యల కాయన కొత్త దృక్పథాలు, నైపుణ్యం ఏర్పరచారు.

'శ్రీ నెహ్రూ గొప్ప ఆకర్షణ కలిగిన వ్యక్తి. గొప్ప ఆదర్శాలు, పటిమ, పౌరుష్య స్థైర్యము కలిగిన మహోన్నతులు. కనకనే ప్రపంచం ఆయనకోసం ఇంతగా పరితపిస్తున్నది. ఈ నాటి ఆయన పోరుసుమనిస్తుతి ముమ్మందు ఎన్నెన్నో తరాలవరకు ప్రపంచచరిత్రలో నిగాఢంగా మార్చివేయగలదు.

'కాంతి హారింగ్టన్ అమెరికన్ మతాలలోని భాగాలు కొన్ని శ్రీ నెహ్రూ గ్రహించారు. ఆయన పైన భారతీయులకు అంతర్జాతీయులకు వివరించారు.

అనంతరం శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ శ్రీ వరదాచార్ నెహ్రూ ఎంతో అర్థవంత కలిగిన వ్యక్తి అని, సాంఘిక రాజకీయ సమావేశాలలో ఆయన కెంతో ఉత్సుకత, శాంతియుత పరిణామమే ఆయన పరమలక్ష్యమని, భావి చరిత్రకారులు నెహ్రూ యుగమని వర్గీకరించగలరని అన్నారు.

అనంతరం అధ్యక్షులు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యు. థాంట్ ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ మానవ చరిత్రను సుసంపన్నంగా చేసిన విజ్ఞానవంతులని ప్రశంసించారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు;

'ప్రపంచం చరిత్ర కూడ్లాంగా అవగాహన చేసుకొన్నందువల్లనే ఆయన మానవాళి మహోపాయకులు కాగలిగారు. అత్యుత్కృష్ట మేధా సంపత్తివల్ల, హృదయ వైశాల్యంవల్ల శ్రీ నెహ్రూ భారతీయులకే కాక ప్రపంచానికంతటికి నాయకులు కాగలిగారు పై డొనాల్డ్ పరిధులదిరో ఉన్న 20 వ శతాబ్దిలో మానవసంస్కృతి పరిణామం బోధపరుచుకోవడంవల్లనే నెహ్రూకు అంతటి ఘనత లభించింది. కొత్త సమస్యలకు కొంగొత్త దృక్పథాలు ఏర్పరచడంలో అత్యంత పరిణతి గలిగిన మహోపకులు శ్రీ నెహ్రూ పాత సిద్ధాంతాలు, నైపుణ్యాలు, ఉత్కృష్టాలు మారిన పరిస్థితులకు వెదుక్కొంటున్నారని అందరికన్నా ముందుగా శ్రీ నెహ్రూ గ్రహించారు. ఆ పరిస్థితులు కనుకూలంగా మానవాళి నెహ్రూలతో మానవాళి నడిపించడానికి ఆయన శాయశక్తులా ప్రయత్నించారు.'

శ్రీ నెహ్రూ గుణగణాలు అభివర్ణిస్తూ శ్రీ యుథాంట్ ఇంకా ఇలాగన్నారు:

'శ్రీ ప్రవాదాలు, మతోన్మాదాలు, మూఢనమ్మకాలు అడిగగల నాటిమీదనే శ్రీ నెహ్రూ తమ తీవ్రవైరుధ్యం ప్రదర్శించారు. అయనలో ప్రాచ్యదేశ లక్షణమైన నిజాయితీ, నీతి, నిజాయితీ, మేధావంతత్వం, చక్కగా మేళవించాయి. కొత్త పరిస్థితుల కనుగుణంగా తమ నడవడి సరిదిద్దుకోవడంలోనే నెహ్రూ ఘనత ఇమిడివున్నది. పాశ్చాత్యదేశాలలో మేధాసంపత్తి కెంతో గౌరవం ఇస్తున్నారు. కాని దానితో నీతి, ఆధ్యాత్మికత మేళవించకపోతే అడుగడుగునా మనుష్య లెదురుపడుతూనే ఉంటాయి. ఇలాగే 20 వ శతాబ్ద మధ్యభాగంలో మేధాసంపత్తి లేని నీతి, ఆధ్యాత్మికత ఎందుకు పనికిరావు. ఈ విషయం శ్రీ నెహ్రూ చాలా చక్కగా గ్రహించుకొన్నారు. ఇదే కాదు. ఈ విషయం స్పష్టంగా అవగాహన చేసుకొన్న తమ దేశీయులందరికీ మహోపాయకులయినారు. అనేక తరాలదాకా ఆయన సాధించిన ఘన విజయాలు మానవాళికొక గొప్ప స్ఫూర్తిదాయకంగా నిలిచిపోగలవు.'

అనంతరం యూనిటేరియన్ చర్చి మతాధికారి డొనాల్డ్ హారింగ్టన్ ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూను మిత్రులు, శత్రువులు కూడా చాలాసార్లు అపార్థం చేసుకొన్నారు. కాని, ఆయనకు భారతదేశంలోను ప్రపంచంలోను తాము చేస్తున్న మనకృత్యాలేమో స్పష్టంగా తెలుసునని అన్నారు.

ఈ సందర్భంలో డొనాల్డ్ హారింగ్టన్ ఇంకా ఇలా అన్నారు.

'స్వతంత్ర భారతసాధనే ఆయనమహోన్నత్యం. స్వతంత్ర భారతం ఆసియాకే కాక ప్రపంచానికంతటికి చాలా ముఖ్యమయినది. ఇందుచేత నెహ్రూ వహించిన బాధ్యత ఎంతగొప్పదో గ్రహించడం చాలా కష్టం. శ్రీ నెహ్రూ అతి సువ్యవస్థితమయిన జటిలవ్యక్తి కనకనే ఆయన తమ దేశంలో ఉన్న వైరుధ్యాలను, విద్వేషాలను మన యాసంగా పరిష్కరించగలిగారు. అనేక మతాలు, కులాలు, సమన్వయపరిచి ఆయన భారతదేశాన్ని ఒకజాతిగా మలిచారు. భారతదేశం వైవిధ్యం గ్రహించలేనివారి కెవ్వరికీ శ్రీ నెహ్రూ సాధించిన ఘనవిజయం తిన్నగా బోధపడదు. అంతే కాదు. ఆయన నవభారతాన్ని నిర్మించారు. గాంధీ బారి దేశాన్నికి ప్రపంచంలో తన ఉనికి గుర్తించేటట్లు చెయ్యగలిగాను. శ్రీ నెహ్రూ భారతదేశం విశాలప్రపంచంలో నిర్వహించవలసిన పాత్ర ఎట్టిదో గుర్తించేటట్లు చెయ్యగలిగారు.'

అమెరికాలో శ్రీ నెహ్రూ విలంభ విధానాన్ని గూర్చి వస్తున్న విమర్శలకుగురించి ప్రస్తావిస్తూ శ్రీ హారింగ్టన్ ఇలా అన్నారు:

'భారతీయులు, తమదేశాన్ని స్వాతంత్ర్యాన్ని ఎంతో గౌరవించుకుంటారు. ఏదో ఒకదేశానికి పక్షం తాళం వేస్తూంటే ఇవి దక్కించుకోవటం చాలాకష్టం. ఇది విలంభ విధానంవల్లగాని సాధ్యపడదు. ఈ సంగతి మనదేశంలో గుర్తించగలిగినవారు చాలా తక్కువగా ఉన్నారని నేను ఆశ్చర్యపడుతుంటాను. భారతీయుల విలంభ విధానంవల్లనే వారి గౌరవము, స్వాతంత్ర్యము నిలిచి వెక్కువదరకండా నిలబడగలరు. జవహర్ లాల్ అమెరికాకు ఎటువంటివారో శ్రీ నెహ్రూ భారతదేశానికి అటువంటివారు.

'శ్రీ నెహ్రూ ఉదాత్త ప్రజాస్వామ్యం మీదనే నిలిచింది. పరస్పరద్వేషాలతో నిండి మయినప్రపంచంలో తనవ్యక్తిత్వం నిలబెట్టుకోవడం భారతదేశానికి అత్యంతావశ్యకమని శ్రీ నెహ్రూ గ్రహించారు. ఆయన విలంభ విధానం చాలాకష్టసాధ్యమైనదే కూడుకొన్నది. అది బోధపడుచుకోవడంకూడా చాలాకష్టమే. ఇటువంటిపరిస్థితులలో తనదేశాన్ని నడిపించిన ఆయన ఘనత మనం బోధపరుచుకోవడం ప్రారంభించాలి.

తమ ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీ డొనాల్డ్ హారింగ్టన్ శ్రీ నెహ్రూను ఇంకా ఇలాగ వివరించారు:

'శ్రీ నెహ్రూ వ్యక్తిస్వాతంత్ర్యం వాది. సమన్వయవాది శాంతివాది. ఏది ఏమయినా తమ దేశాన్ని సంరక్షించుకోవాలన్న దృఢనిశ్చయం కలవారు. ఆయనలో ఈవైరుధ్యాలన్నీ ఎంతో చక్కగా మేళవించాయి. మరి ఒక సామాన్యవ్యక్తి అయితే ఈ వైరుధ్యాలలో చిక్కి బయటపడలేక ఎంతో పతనమైపోయేవాడు. కనకనే ఆయన భారతదేశాన్ని అంతగొప్పగా నడిపించగలిగారు. అంతేకాదు ఆయన ఎన్నెన్నో మనవిజయాలు సాధించి ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొల్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

పి. యు. సి. ఫలితాలు

(పాత నిబంధనల)

వాల్తేరు, జూన్ 9:

1964 మార్చి-ఏప్రిల్‌లో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రీ-యూనివర్శిటీ (పాత నిబంధనలు) పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి నెంబర్లు ఇవి:

ప్రథమ శ్రేణి — 14439 441 955 15567 17086 మరియు 137

రెండవశ్రేణి — 14427 435 443 452 606 614 821 822 965 974 982 15000 286 300 325 335 558 887 893 969 971 972 976 981 982 984 987 16013 243 246 397 485 768 909 931 938 17078 99 100 140 207 219 234 236 238 240 267 273 275 285 మరియు 318.

మూడవ శ్రేణి — 13912 914 921 923 929 14164 183 184 197 200 201 393 394 418 419 420 422 428 434 438 446 447 449 453 456 462 466 467 584 597 600 605 612 618 633 635 636 783 784 786 820 839 933 934 35 39 40 45 49 57 60 961 966 967 969 970 977 984 987 990 994 997 15209 213 215 284 287 289 290 291 303 305 308 311 317 319 322 327 333 338 563 564 570 574 577 578 579 585 598 601 888 889 892 897 967 977 979 988 989 993 995 999 16006 07 12 16 25 148 157 159 240 242 245 247 249 250 255 257 262 264 265 347 349 391 394 395 402 403 484 501 502 746 749 751 765 904 906 912 913 915 916 918 925 926 933 934 936 945 953 17079 92 94 97 103 105 106 109 126 138 139 167 176 184 185 188 194 195 200 202 204 205 211 213 215 220 228 232 243 244 245 258 265 266 268 271 276 277 284 289 290 291 293 296 297 304 309 311 317 558 769 772 774 మరియు 782.

గెలుపు-పార్టు I

13916 17 27 46 48 57 61 63 65 68 85 89 93 14096 14100 01 03 17 79 93 14203 19 26 28 30 34 43 56 61 14403 04 17 21 43 24 31 37 44 55 58 60 63 64 70 79 80 81 83 84 85 86 87 88 92 94 14508 08 (ఎ) 10 11 80 83 85 14601 03 04 07 08 10 26 40 46 49 54 63 66 67 68 76 83 91 98 14700 01 02 06 85 89 90 14829 34 45 46 48 49 50 51 52 53 54 63 65 66 67 69 74 78 79 80 83 85 86 87 88 14937 38 48 98 15009 12 16 19 20 30 31 34 35 46 49 50 54 55 60 61 66 మరియు 70 76 79 80 81 97 99 15104 91 15208 11 12 14 16 17 18 20 21 22 23 24 26 28 33 36 37 92 93 15316 18 39 40 44 46 57 59 61 71 74 82 84 93 15411 12 13 22 26 27 38 54 59 66 91 97 15604 07 08 09 17 19 21 29 32 35 38 45 46 48 77 79 85 89 94 15900 02 06 07 08 11 13 14 17 21 23 23 (ఎ) 32 34 68 74 16002 21 29 33 37 39 43 44 46 47 49 50 52 54 69 70 73 74 76 79 83 84 87 16156 61 63 64 65 67 68 70 71 73 16244 48 51 71 74 75 79 80 81 84 85 86 91 92 93 98 16304 05 06 07 44 45 61 62 69 96 98 16404 09 12 13 25 27 32 33 34 35 36 42 86 87 96 16504 07 10 15 17 30 35 36 38 39 43 48 53 58 72 75 76 85 167048 52 53 67 77 81 84 86 88 91 92 96 99 16800 99 16901 03 14 23 24 27 28 29 32 35 48 54 55 58 63 64 66 67 68 69 73 78 79 83 90 91 97 99 17000 01 03 05 08 81 84 95 17111 13 33 34 36 42 62 66 69 77 78 79 82 87 91 97 98 99 17203 08 16 18 21 22 24 27 30 33 39 42 46 47 50 55 59 61 64 78 81 92 17300 01 06 14 22 23 28 29 32 34 43 48 51 54 56 57 58 60 61 63 65 67 71 72 73 75 76 77 78 79 82 87 90 17404 08 12 14 15 16 18 21 22 24 27 80 84 85 87 88 17642 43 44 47 52 56 57 59 61 77 86 94 98 99 17801 03 08 12 23 24 25 28 30 32 82 85 86 మరియు 88.

గెలుపు-పార్టు II

13913 16 17 18 19 20 22 24 33 73 74 75 76 96 14100 22 78 81 (ఎ) 82 87 93 14219 47 49 68 71 72 73 74 96 98 99 14416 17 21 23 25 31 32 37 40 42 50 54 58 60 61 63 64 65 68 70 71 73 14502 03 04 14 15 78 80 81 85 92 98 14601 04 07 08 09 11 16 21 26 29 32 40 44 14707 09 85 87 89 95 96 14833 34 44 45 46 89 14950 51 53 62 63 71 76 78 81 83 87 88 91 93 98 99 15001 06 07 09 10 11 12 16 20 83 84 85 86 87 90 92 93 15110 11 15208 11 12 35 39 76 15302 14 21 23 24 28 36 40 44 51 59 66 73 76 80 81 83 84 86 90 91 93 97 99 15600 02 03 04 05 07 09 55 58 60 61 69 72 74 99 15700 87 (ఎ) 90 94 15900 02 03 04 06 07 28 29 36 37 68 74 78 86 96 98 16000 01 02 03 11 15 19 23 28 29 31 32 33 36 67 89 90 16150 54 56 79 81 82 85 86 92 16241 44 48 53 49 90 16345 63 64 93 96 98 16400 05 09 12 13 37 38 39 48 49 82 86 90 99 16500 07 10 12 14 15 17 20 21 23 61 62 63 64 65 67 69 86 16747 52 53 54 56 58 60 61 62 67 71 89 90 16801 02 05 99 16900 01 02 03 05 14 17 19 22 24 27 28 29 32 37 40 44 48 50 54 55 56 58 95 96 17080 81 82 84 90 91 98 17108 16 31 44 162 63 64 66 68 70 72 73 74 77 83 89 91 93 97 98 99 17201 06 16 17 24 26 27 30 31 33 37 39 42 46 50 52 70 72 78 79 81 87 88 92 95 99 17300 01 02 12 14 22 23 27 28 93 97 98 99 17400 03 28 29 79 80 81 84 85 87 88 17634 35 62 63 64 66 70 81 89 90 17832 82 మరియు 85.

గెలుపు-పార్టు III

13913 48 63 73 74 97 99 14001 03 05 06 07 09 11 13 15 18 21 28 31 34 36 38 41 43 47 56 64 74 78 84 88 92 14101 03 28 29 38 51 58 72 73 74 75 81 86 14228 43 75 78 82 84 86 88 89 90 91 92 14301 02 05 06 09 12 19 20 22 28 48 59 64 68 14402 07 08 10 15 79 83 85 88 14500 18 19 24 27 28 30 31 33 39 42 43 55 57 58 68 69 75 14646 54 55 64 66 67 68 73 76 83 14711 12 17 19 25 28 29 30 32 39 50 53 56 68 70 72 73 75 76 78 80 90 96 98 14800 01 04 07 10 15 48 55 62 67 92 97 99 14903 05 07 09 20 38 41 47 62 75 88 15024 34 35 37 42 50 51 83 85 86 90 15112 14 16 17 18 23 24 29 35 40 42 45 47 49 56 57 59 61 63 66 68 69 71 72 74 76 80 82 83 92 97 15206 17 23 28 33 35 41 42 45 51 54 60 66 67 72 73 78 93 96 15321 26 39 55 57 58 61 71 74 78 84 15411 12 13 42 43 47 57 58 59 63 69 71 73 74 75 77 78 79 81 83 84 86 88 90 92 93 95 15505 07 08 10 16 17 22 23 30 32 41 43 47 51 15613 17 21 55 58 60 63 15704 08 10 13 14 16 17 18 25 26 29 30 31 39 40 42 44 50 52 54 58 60 62 63 73 75 78 79 82 86 95 15808 14 16 17 22 23 26 27 30 34 38 40 43 46 47 49 55 59 69 83 86 15923 38 44 52 59 61 62 63 64 65 91 16039 44 46 94 16104 05 09 11 13 15 16 22 24 29 32 34 35 37 38 42 45 46 63 67 68 93 98 16200 05 08 15 18 19 21 28 34 36 71 74 75 90 16308 15 17 25 27 29 32 39 63 73 75 79 82 86 88 16427 32 39 52 55 56 58 63 66 66 70 72 75 77 78 79 87 94 99 16530 38 39 47 53 58 61 87 89 92 93 94 96 16601 04 05 06 09 11 12 17 18 21 24 27 28 35 37 43 44 49 56 64 68 70 74 76 77 79 99 16702 11 19 20 21 24 28 30 34 37 40 48 77 78 90 16807 16 17 19 21 28 29 30 33 34 36 41 48 51 53 54 57 94 95 96 16964 66 68 69 73 79 80 90 91 95 17013 14 17 20 21 22 23 25 28 29 30 32 51 56 60 74 75 17110 71 42 48 51 52 54 58 60 68 79 82 93 17306 55 17302 05 29 34 43 48 51 56 57 58 63 65 67 72 75 77 79 82 87 90 93 95 99 17403 32 33 34 37 38 40 41 42 43 49 50 52 53 54 56 57 59 61 65 67 68 70 77 80 81 85 88 90 92 95 17502 04 07 08 09 10 15 18 19 22 31 32 33 34 63 65 73 74 98 99 17801 08 12 40 43 47 48 50 63 69 73 74 75 78 80 90 95 మరియు 99.

క్రింది నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు —..

941 942 964 581 992 14097 105 111 112 176 177 185 202 210 395 451—ఏ 469 491 554 586 588 653 831 832 864— ఏ 872 877 942 15073 95 101 188 247 313 315 350 418 429 454 482 568 575 664 990 994 16017 18 59 61 62 63 64 75 77 254 256 260 267 319 328 342 406 418 444 447 516 764 911 921 946 982 17096 307 359 368 381 384 మరియు 514.

క్రింది నెంబర్ల ఫలితాల ప్రకటన నిలుపు చేశారు —

14060 118 208 255 298 347 429 499 517 540 541 582 594 602 625 669 678 733 736 767 824 830 837 842 856 858 871 904 908 931 959 15008 53 59 109 122 204 219 238 274 391 401 414 421 432 460 502 509 560 587 15634 44 68 818 24 29 50 95 16022 91 16103 69 16233 63 66 16337 40 51 16411 91 92 16513 29 16773 16852 55 16910 17035 87 88 17101 32 17310 26 40 89 17439 73 17582 17785 17804 49 84 మరియు 87.

పరిశోధకులు ఎం.ఎస్. కాలేజి ఎగ్జామినేషన్ సెంట్రలో హాజరైన మూడవ భాగం పిజికల్ సైన్సు విద్యార్థుల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ప్రపంచ శాంతి స్థాపనలో విశ్రాంతిఎరుగనియోధుడు

జెనీవా నిరాయుధీకరణ సభలో నెహ్రూకు అమెరికా, రష్యా, బ్రిటన్‌ల జోహార్లు

జెనీవా, జూన్ 9: అయిదు వారాల విరామం తర్వాత నేడిక్కడ 18 రాజ్యాల నిరాయుధీకరణ సభ తిరిగి ప్రారంభమైనప్పుడు శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించబడింది.

అధ్యక్షుడు శ్రీ ఆంటోనియో కోరియా డోలాగో (బ్రెజిల్) సమావేశాన్ని ప్రారంభించారు. తర్వాత అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ విలియం సి. ఫాస్టర్ మాట్లాడుతూ గత సమావేశం, ఈ సమావేశం మధ్యకాలంలో ప్రపంచం ఒక మహనీయుడు శ్రీనెహ్రూ మరణించిన విషాదవార్త విన్నదని, ఈ దుఃఖసమయంలో భారత ప్రజలకు తమ ప్రగాఢ సానుభూతిని అందచేస్తున్నామని తెల్పారు.

శ్రీ నెహ్రూనుండి సంక్రమించిన వారసత్వ సంపదలలో భారత ప్రజాస్వామిక సంస్థలలో లోటిపిలాడుతున్న జీవశక్తి ఒకటి అని ఆయన అన్నారు. ఈ జీవశక్తి గత కొద్దివారాల్లో పుష్కలంగా నిరూపింపబడిందని ఆయన తెల్పారు.

భారత్, యూపత్తు ప్రపంచం, మానవనాశిం తీరని నష్టానికి గురి అయ్యేదని, నిరాయుధీకరణ రంగంలో ఒక ప్రోత్సాహకరమైన పరిణామం కొల్పోయామని ఆయన అన్నారు. అయినప్పటికీ ఆయన ఆశయాలే తమ లక్ష్యంగా ఉంటాయని, దానిని సాధించడానికి కృషి చేయటానికి మాట తీసుకున్నామని ఆయన చెప్పారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ పీటర్ థామస్ మాట్లాడుతూ శ్రీ నెహ్రూ నవభారత ప్రధాన శిల్పి మాత్రమే కాదని అయన ప్రపంచానికి ఘన ప్రయోజకుడు కూడానని, ఆయన మృతి అందరికీ నష్టదాయకమేనని అన్నారు.

శ్రీ నెహ్రూ వారసుడు శ్రీ శాస్త్రి మోయవలసిన భారం విపరీతమైనదని ఆయన వక్కాణించారు. శ్రీ శాస్త్రికి ఆయన భారత ప్రతినిధివర్గంద్వారా తమ శుభాకాంక్షలను అందచేశారు.

రష్యా ప్రధాన ప్రతినిధి శ్రీ వి.వి. జోరిన్ కూడా శ్రీ నెహ్రూకు జోహార్లు అర్పించారు. తమ ప్రతినిధివర్గం తరపున ఆయన భారత ప్రతినిధివర్గానికి తమ సానుభూతి సంతాపాలను తెలియచేశారు. శ్రీ నెహ్రూ అంతర్జాతీయ ఉద్రిక్తతలను సడలించడానికి విశ్రాంతి తీసుకోకుండా పోరాడిన యోధుడని, ఆయన స్మృతి జెనీవా నిరాయుధీకరణ సభకు శక్తి నివ్వగలదని ఆయన అన్నారు.

రాబడి పన్ను ట్రిబ్యునల్

రద్దు చేయవద్దని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 7: రాబడి పన్ను ట్రిబ్యునల్‌ను రద్దుచేయడం తగదని భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి ఈ ట్రిబ్యునల్‌ను రద్దుచేసి, అది నిర్వహిస్తున్న పనిని హైకోర్టులకు అప్పగించాలని సూచించి వున్నారు. భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్యవారు ఈ విషయాన్నిగూర్చి ప్రస్తావించి, "పన్ను విషయాలకు సంబంధించిన అపీళ్ల వ్యవహారంలో ఈ ట్రిబ్యునల్ అతి ముఖ్యమైనదని విన్నవించుకున్నారు.

భారత ప్రధాన న్యాయమూర్తి సూచనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నదని పేర్కొన్నారు. ఈ ట్రిబ్యునల్‌ను రద్దు చేయడం తగదని విన్నవించుకున్నారు

విద్యా విషయములు

హోమియోపతి పద్ధతి ద్వారా చదివి, ఎం. డి. హెచ్. డిప్లొమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. HINDI HOMOEOPATHIC COLLEGE, (A.P.), SONEPAT, (Punjab).

పరిశ్రమలు

తెలుగులో కొత్త వాచేబి ఇండస్ట్రీస్ పుస్తకం ఇందులో పెద్ద పిన్నలు లాభపడే పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇతర ఖర్చులు రు. 12-50 పోస్టేజి రు. 1-61

COTTAGE INDUSTRY (AN-29)
P.B. 1262, Jumna Road, Delhi.

గత ఔన్నత్యము మరియు నేటి ప్రతిభ...

మహావీరుడైన శివాజీ ధైర్యసాహసములు కలిగి ఉండేవాడు. శివాజీ యొక్క దేశభక్తి మరియు సాహసము అందరికీ మార్గదర్శకముగా ఉంటూఉండేవి. జాతీయ సంస్థయగు సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కంపెనీ నేటి మరియు రాని తరాల వారికి గ్లూకో లెక్షన్ బిస్కట్స్ వంటి పోషకవంతమైన ఆహారమును తయారు చేస్తోంది.

సాతె బిస్కట్లు
తరతరాల వారికి పోషణనిస్తాయి!
సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి., పూనా-2

చిరకాల అనుభవంతో తయారు చేయబడినది

TRAYONS

ట్రేయాన్స్ వారి రేయాన్ నూలు

అత్యధునాతనమైన శాస్త్రీయ పద్ధతులపై ఇండియాలో మొట్టమొదటిసారిగా పడుకబడుతున్న "ట్రేయాన్స్" వారి రేయాన్ నూలు ధర తక్కువ, కాని మన్నిక ఎక్కువ.

శతాబ్దాలు జరిగేలు కొలిపే వస్త్రాలను తయారు చేయడానికి దీనికి పోటీరాగలది లేదు. 100, 120, 150, 300 డెనైయర్‌లలో రేయాన్ నూలు లభ్యం కాగలదు.

స్టాకిస్టులు:

రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

61, శెంబుదాస్ స్ట్రీట్, మద్రాసు-1.

ఫోన్: 21641 గ్రాము: "CELYARN"

బ్రాంచీలు:

68/416, మెయిన్ రోడ్, శివ్వాపేట, సేలం ఫోన్: 3253. గ్రామ్స్ "CELYARN".
J14/A, సౌత్‌మాసి స్ట్రీట్, మదురై ఫోన్: 2598. గ్రామ్స్ "CELYARN".
ఇండియా లైఫ్ బిల్డింగ్, తిరుచ్చి రోడ్, కోయంబత్తూర్
ఫోన్: 4425. గ్రామ్స్ "RAYONS"

ఈ శీతాకోక చిలుక ముద్ర మాత్రమే

ROHIT MILLS LTD., AHMEDABAD, (INDIA)

షర్టింగుల మీద వుండును

రోహిత్

మిల్స్ లిమిటెడ్

వారి షర్టింగులు
రోహిత్ మిల్స్ లిమిటెడ్,
లోఖ్రా మెహమెదాబాద్, అహమ్మదాబాద్-8.

రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్



కన్యాకుమారివద్ద సముద్రంలో నిమజ్జనంచేయడానికి స్వర్గీయ నెహ్రూ అస్థికలను మద్రాస్‌నుంచి తీసుకుని వెళ్ళిన ప్రత్యేక రైలు.

డిగాల్, క్రుశ్చేవ్‌లతో ధాంట్ చర్చలు

జులై 2, 3 వారాల్లో

సమితి కార్యాలయం (న్యూయార్క్), జూన్ 9: శ్రీ కృశ్చేవ్‌తో చర్చల నిమిత్తం, జులై ద్వితీయార్థంలో మాస్కోదర్శించవలసిందిగా ఆహ్వానించినట్లు సమితి కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ వెల్లడించారు.

ధాంట్ పర్యటన వివరాలు ఒకవారం రోజుల్లో ప్రకటింపబడతాయని ఆయన ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆదే తరుణంలో ఉథాంట్ అధ్యక్షుడు డిగాల్‌తో సంప్రదింపుల నిమిత్తం పారిస్‌కూడా దర్శిస్తారని అయన అన్నారు.

సిక్కింలో చైనా సైనికుని శరణాగతి

గాంగ్టక్, జూన్ 8: కొద్దిరోజుల క్రిందట ఉత్తర సిక్కింలో అరెస్టు చేయబడిన ఒక చైనా సైనికుడు, భారత అధికారులను రాజకీయ శరణాగతి కోరనే ఉద్దేశ్యంతో సిక్కింలో ప్రవేశించినట్లు అధికారిత్వా తెలియవచ్చింది.

తనతోటి సైనికుణ్ణి ఒకనిని 'అయిష్టంతో' వధించవందుకు చైనా అధిష్ఠాన వర్గం చేత కాల్చి వంపివేయబడతానన్న భయంతో టిబెట్‌నుంచి పారిపోయివచ్చానని ఆ సైనికుడు భారత అధికారులకు చెప్పినట్లు తెలుస్తున్నది.

కన్యాకుమారివద్ద నెహ్రూ అస్థి నిమజ్జనం

మద్రాసు, జూన్ 8: నేటి ప్రయాణం 5 గం 40 ని. లకు కన్యాకుమారిలో మూడు సాగరాలు, హిందూ మహాసముద్రం, ఆరేబియా సముద్రం, బంగాళాఖాతం కలిసే చోట నెహ్రూ అస్థికలను నిమజ్జనంచేశారు.

మద్రాసు రాష్ట్రం నుంతటినుండి, పొరుగు కేరళరాష్ట్రంనుండి వచ్చిన సుమారు లక్షమంది ప్రజలు 'నెహ్రూ అమర్ హో' 'నెహ్రూ జిందాబాద్' అంటూ నినాదాలు చేయగా మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అస్థి నిమజ్జనం కావించారు.

ప్రత్యేక సాయుధ పోలీసుదళం తుపాకీ వందనం ఆచరించింది.

అక్కడ గుమికూడిన అసంఖ్యాకజనం మౌనంగా ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించినది.

గాంధీజీ అస్థికలను నిమజ్జనం చేసిన చోటనే నెహ్రూ అస్థికలనుకూడా నిమజ్జనం చేశారు.

పుదుచ్చేరిలో

పుదుచ్చేరి వద్ద సముద్రంలో నెహ్రూ అస్థికలను నిమజ్జనం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. పీలం, ముఖ్యమంత్రి శ్రీ ఈ. గోబర్ట్ అస్థి నిమజ్జనం కావించారు. కురిడికవ్వంలో నిమజ్జన కాండ జరిగింది. ఫ్రెంచి కౌన్సిల్ ప్రతినిధి శ్రీ ఎం. దువాచెల్ కూడా హాజరైనారు.

ప్రారంభంలో చితాభస్మాన్ని పాత్రను అలంకరించబడిన ఒక 'విమానం'లో వూరేగించి నిమజ్జన స్థలానికి తీసుకుని వెళ్లారు.

ఉదయం దేవాలయాలు, చర్చిలు, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

పుదుచ్చేరిలో నేడు శ్రీ నెహ్రూ సంస్మరణార్థం హర్తాల్ జరుపబడింది.

మైసూరు రాష్ట్రంలో

మైసూరులో పశ్చిమవాహినీపథ పవిత్ర కావేరీ జలాల్లో నేటి మధ్యాహ్నం అస్థి నిమజ్జనం జరిగింది. పోలీసు బ్రాసుబాండు హాజరైంది.

గవర్నరు జనరల్ శ్రీ నగేష్, ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, బెంగుళూరు మేయరు జి. నారాయణ, రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ ఏ.వి. బరిగా, మంత్రులు, శాసన సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు లస్కర్ పాత్రను బెంగుళూరునుండి జీపులో పశ్చిమ వాహినికి తీసుకుని వెళ్లారు.

పాత్రను జీపునుండి తీసి నదిలోకి తీసుకుని వెళ్తున్నప్పుడు పోలీసుదళం గౌరవ నివ్వాసం జరిపింది.

దేవాలయాలు, మసీదులలో ప్రత్యేకపూజలు జరుపబడినాయి.

ప్రజలు అస్థి నిమజ్జనాన్ని చూడటానికి విరిగా మైసూరు, పశ్చిమ వాహిని మధ్య నేడు ప్రత్యేక రైళ్ళు, బస్సులను నడిపారు.

కలకత్తాలో

కలకత్తా, జూన్ 9: పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, కీ. శే. నెహ్రూ చితాభస్మంలో కొంతభాగం ఇవాళ ప్రత్యేకరైలులో ఇక్కడికి తెచ్చారు. ఈరైలు మధ్యాహ్నం 1 గంటకు హావురా చేరింది.

వేలాదిజనం తమ ప్రియతను నాయకుని భౌతిక అవశేషాల తుదిదర్శనంకోసం స్టేషన్ ప్లాట్‌ఫారంమీద చేరారు.

రేపటివరకు 'అస్థికలశాన్ని' బ్రిగేడ్ పెరేడ్ మైదానంలోఉంచి తరువాత వూరేగింపుతో ఇక్కడికి 23 మైళ్ళలో బారక్‌పూర్‌వద్ద ఉన్న లాగాడిఘాట్‌కు తీసుకుపోయి అక్కడి నదిలో కలుపుతారు. 16 దీపక్రియం గాంధీజీ అస్థినిమజ్జనంకూడా అక్కడే జరిగింది.

యాత్రాస్థలంగా ఆనందభవన్

న్యూఢిల్లీ, జూన్ 9: శ్రీ నెహ్రూ స్వగృహ వస్తు సంచయాన్ని యావత్తూ అలహాబాద్‌లోని ఆయన వ్యక్తిగతమైన 'ఆనందభవన్'లో భద్రపరచవలసిందిగా పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. ఆర్. చక్రవర్తి, శ్రీ నందాకు, శ్రీమతి ఇందిరాగాంధీలకు వ్రాసిన ఒకలేఖలో సూచించారు.

అప్పుడా స్థలాన్ని పవిత్ర యాత్రాస్థలంగా దర్శించటానికి, భారతీయులు, ప్రపంచప్రజలు రాగలరని ఆయన తెలిపారు. గ్రంథాలు, చిత్రాలు, చిత్తరువులు, ఆయన సేకరించిన అమూల్యమైన స్మారకచిహ్నాలు, ఎం. దువాచెల్ కూడా హాజరైనారు.

ప్రారంభంలో చితాభస్మ పాత్రను అలంకరించబడిన ఒక 'విమానం'లో వూరేగించి నిమజ్జన స్థలానికి తీసుకుని వెళ్లారు.

ఉదయం దేవాలయాలు, చర్చిలు, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

పుదుచ్చేరిలో నేడు శ్రీ నెహ్రూ సంస్మరణార్థం హర్తాల్ జరుపబడింది.

నెహ్రూ వేసిన పునాదిపై చక్కనిసౌధం నిర్మాణం

గవర్నరు ఉద్బోధ

హైదరాబాదు, జూన్ 9: నిన్న నెహ్రూ చితాభస్మాన్ని మూసీనది సంగమంలో కలిపి వేశాక గవర్నరు ఇలా అన్నారు: 'మన మహానాయకుని భౌతికావశేషాలను ఈ పవిత్ర నదీ సంగమాన ఇప్పుడే కలిపివేశాం. ఇది మన సంబంధమైన, దైవసంబంధమైన కార్యకలాపం. స్వర్గస్థుడైన మన నాయకునకు మనం సంస్మరించి వారికి కృతజ్ఞరాజలుల ఘటించవలసి ఉన్నది. ఆయన సామాన్యమైన గొప్పతనం మాత్రమే గలవాడు గాదు. అపారమైన మహిమగల నాయకుడు. మనదేశానికి, ప్రపంచానికి వారు చేసినసేవ అద్వితీయమైనది. ఒక్క క్షణంగూడా వారి సేవను మనం మరువరాదు. వారు చేసినసేవకు మన దేశమందును, ఇతరత్రాను జోహార్లు సమర్పించబడినవి. మనదేశంలో సౌష్ఠవమైన, బలమైన పునాదులపై ప్రజాస్వామ్యం వర్ధిల్లుటకు ఆయన పునాదులు వేశారు. నిశ్శబ్దమైన ప్రాలివదికపై వారి పునాదులు వేశారు. మనదేశ సర్వతోముఖాభ్యుదయానికి వారు ఆహారపాం కృషిచేశారు. ఆదే వారిలోని గొప్పతనం. ఈ పునాదులపై చక్కని భవనాన్ని తీర్చిదిద్దే భారం మనపైన పడినది, వారు వదిలివెళ్లిన పనిని మనం పూర్తి చేయవలసి ఉన్నది. ఇందులో నమ్రత, కృతజ్ఞత మనకు కావలసిన లక్షణాలు. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని కలుగచేయుగాక. ఇవే వారికి మన జోహార్లు."

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిలా చెప్పారు: 'స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రపంచవిఖ్యాతమహాపురుషుడు, శాంతిదూత, భారతనేత, అఖండ త్యాగమూర్తి అస్తమించాడు, వారి భౌతిక దేహభస్మం ఇప్పుడే గంగలో కలిసినది. వారు మన మధ్య లేనప్పటికీ మన ప్రతిఒక్కరి హృదయంలో శాశ్వతంగా ఉండగలరు. మనదేశాన్ని ఇకముందు ఆమాదిరిగా చక్కగా నడిపించడానికి శక్తిగల నాయకుడు ఎవరో? అంధకారం అయినది. కాని ఇప్పుడే జాతి నిర్భయంతో ఆ మహానాయకుడు చూపిన మార్గాన్ని అవలంబించి స్వతంత్ర జీవన మార్గాన పురోగమించడం మన ధర్మం ప్రపంచశాంతికి దోహదం చేయగల వర్ధలిని ఘర్షణలేకుండా అయన చూపిన దివ్యమార్గాన పోతూదేశంయొక్క అభివృద్ధికి మనం అందరం పాటుపడటానికి ప్రయత్నం చేయాలి."

యూ అన్నిటినీ భావితరాలవారు దర్శించటానికి ఆనందభవన్‌లో వాటిని జాగ్రత్తగా భద్రం చేయాలని శ్రీ చక్రవర్తి తమ లేఖలో తెలియజేశారు.

శ్రీ నెహ్రూకు జపాను ప్రధాని శ్రద్ధాంజలి

టోక్యో, జూన్ 8; ఈవేళ సాయంత్రం ఇక్కడ జరిగిన శ్రీ నెహ్రూ స్మారక సభలో జపాన్ ప్రధాని శ్రీ ఇకెడా, తదితర జపాను నాయకులు, భారతీయులు శ్రీ నెహ్రూకు తమ శ్రద్ధాంజలి సమర్పించారు. బౌద్ధ సూత్రాలు, అనేక మంగళ మత్రగ్రంథాలు ఆ సమావేశంలో పఠించారు.

జపాను పత్రికలో నేడు నెహ్రూను గురించిన ప్రశంస లెక్కువగా ప్రచురించారు ఆయన గుణగణాలు వివరించే వ్యాసాలుకూడా పత్రికలెక్కువగా ప్రచురించాయి.

నెహ్రూకు పారిస్‌లో శ్రద్ధాంజలి

రాయబారి కార్యాలయంలో ప్రార్థన కార్యక్రమం

పారిస్ జూన్ 8: స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ స్మృత్యర్థం నేటి సాయంత్రం ఇక్కడ భారతరాయబారి నవాబ్ అలీయావర్ జంగ్ నివాస భవనంలో ప్రార్థన సమావేశం జరిగింది.

పారిస్ నగరంలోని భారతీయులు, భారత దేశంపట్ల స్నేహభావంకలవారు ఫ్రెంచివారు, ఆసియా రాజ్యాల రాయబారులు సమావేశానికి హాజరయ్యారు.

నిరాడంబరంగా కొనసాగిన ఈ కార్యక్రమంలో భారతీయ పవిత్ర గ్రంథాలనుంచి కొన్ని పుట్టాలపఠనం, మహాత్ములకు ఇష్టమైన భక్తి గీతాలాలాపనం జరిగాయి. అనంతరం స్వర్గీయ నెహ్రూ స్మృత్యర్థం సభికులు ఒక నిమిషంసేపు మౌనం వహించారు.

కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ప్రస్తుత ఆగాఖాన్ సతీతల్లి బీగం ఆగాఖాన్ కూడా ఉన్నారు.

ఆరబ్ రిపబ్లిక్‌కు భారత రాయబారి

హక్సార్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 9: సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌కు భారతరాయబారిగా నియుక్తులైన శ్రీ ఎస్. ఎన్. హక్సార్, ఇటియా, ఏమెన్ లకుగూడా రాయబారిగా నియమింపబడ్డట్టు విదేశాంగశాఖ ప్రకటించింది. వీరు కైరోలో ఉంటారు.

క్రిస్టీన్ కీలర్ విడుదల

లండన్, జూన్ 9: గత సంవత్సరం బ్రిటిష్ మాజీ యుద్ధశాఖ మంత్రి ప్రొఫూమో వ్యవహారంలో సలుగురు నోళ్లల్లోను నానిన క్రిస్టీన్ కీలర్ నేడు జైలునుంచి విడుదల అయింది.

తప్పుడు సాక్ష్యం యిచ్చినందుకుగాను ఆమె రెండేండ్ల శిక్ష అనుభవించింది.

ఏరుకో! కోరుకో!!
గైడ్సు అన్నింటి నుండి ఎన్నుకో!
శ్రీ గిరిజా గైడ్సు
* 5-వ తరగతి
* 4-వ తరగతి
* 3-వ తరగతి
అన్ని సబ్జెక్టులతో వెలువడినవి.
శ్రీ గిరిజా పబ్లికేషన్సు
మెయిన్ బజార్, విజయవాడ-1.

చిన్న మొత్తాల పొదుపులు
పెద్ద పెట్టుబడిగా పెరుగుటకు

బ్యాంక్ ఆఫ్ బరోడాలో పెట్టండి

సేవింగ్స్ అక్కౌంటుల మీద 3% వడ్డీ (నూటికి రు. 3 లు)

ఫిక్సెడ్ డిపాజిట్‌లమీద కాలపరిమితినిబట్టి 5% వడ్డీ (నూటికి రు. 5 లు)

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్‌లో సేవింగ్స్ అక్కౌంట్ ప్రారంభించి మీకు అత్యవసరమైన వస్తువులకు సొమ్ము అదా చేసుకొనే అవకాశం పొందడానికి ఒకే ఒక్క రూపాయి చాలు. దీంతో బాటే మా సేవింగ్స్ అక్కౌంట్ కల్గించే ఇతర సౌకర్యాలన్నీ పొందగలరు ... నూటికి రూ 3లు వడ్డీ...సంవత్సరంలో 104 పర్యాయాలు డబ్బు తీసుకోవచ్చు...అల్లా తీసుకొనే డబ్బుకు పరిమితి లేదు...ముందు సూచన అవసరం లేదు! ఈ సౌకర్యాలన్నీ 14 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరూ పొందగలరు!

బరోడా బ్యాంక్ ఫిక్సెడ్ డెపాజిట్ మొత్తాలమీద మీకు నిరంతర ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. ఇది! మొదలు 5 సంవత్సరాల కాలపరిమితికే అనుమతింపబడును. సాలీనా వడ్డీ రెండు దఫాలు చెల్లింపబడును. జూన్ 30 మరియు డిసెంబరు 31 తేదీలలో. 5 సంవత్సరాలకు, దానికి పైబడిన ఫిక్సెడ్ డెపాజిట్‌ల మీద వడ్డీ అధికము, సాలీనా నూటికి రూ 6 లు.

సొమ్ము బదలాయింపులు ఉచితము
ఇండియాలో బరోడా బ్యాంక్ నుండి మీ అక్కౌంట్ సొమ్మును అక్కౌంటుగల మరో వ్యక్తికి బదలాయించ దలచుకుంటే ఏ అదనపు వడ్డీలు దసుములు లేకుండా రోజుకు ఒక్కసారి పెద్ద బ్రాంచీలలో 10,000రూ.లు, చిన్న బ్రాంచీలలో రూ. 2,000 ల వరకు బదలాయించవచ్చు.
మా బ్రాంచీలు ఉన్నచోట్ల చెక్కులు, డివిడెండు వారంట్లు, హుండీలు తదితరములు మా ఖాతాదారులకు ఉచితముగా వసూలు చేయబడును.

పూర్తి వివరాలకు మీ దగ్గరి బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ వారి బ్రాంచీలో అడగండి

మేము అందచేసే అన్ని సౌకర్యములను గురించిన 'మీ సేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితము: 1908) హెడ్ ఆఫీస్: బరోడా
బ్రాంచీలు: ఇండియాలో 200 పైన బ్రాంచీలుగాక తూర్పు పాకిస్తాన్, లండన్, తూర్పు ఆఫ్రికా, మారిషస్ మరియు ఫిజీ దీవులలో గలవు.

IVT-88 2221

దక్షిణాఫ్రికా పైతీవ్రమైన ఆర్థిక ఆంక్షలు

భద్రతామండలిలో లక్ష్మీమీనన్ అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, జూన్ 9: జాతి వివక్షత సమస్య విషయంలో దక్షిణాఫ్రికా మొండివైఖరికి విరుగుడు పూర్తి ఆర్థిక ఆంక్షలు విధించడమేనని నిన్న భద్రతామండలిలో భారత్ పేర్కొన్నది.

భారతప్రతినిధి శ్రీమతి లక్ష్మీ మీనన్ మాట్లాడుతూ అగ్రరాజ్యాలు తమ బాధ్యతను విస్మరిస్తే మానవజాతి భవిష్యత్తుపై నువ్వు ఏర్పడగలదన్నారు. వాణజాతి సమితి పట్ల గౌరవాన్ని గమనించదగుగున్నారు. సమితి ప్రణాళికను అగౌరవపరచేందుకు దక్షిణాఫ్రికా కోర్టు "రెక్టిక్యు" కలుగుతున్నదన్నారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షణ విధానాలపై 1910 లో బాల్‌స్టాట్ గాంధీజీ వ్రాసిన లేఖను ప్రస్తావించి సమస్యలో భారత్ ఆసక్తి వేటికాదని వాటిదని వక్కాణించారు. ఆర్థిక ఆంక్షలవల్ల నష్టం హెచ్చుకాదని సోదాహరణంగా చెప్పారు.

జాతి వివక్షణ విధాన రక్షణవల్ల అంతర్జాతీయంగా కొన్నవారిని విడుదల చెయ్యాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని కోరుతూ మొరాక్కో ఐదారు కాపీలు ఒక తీర్మానం ప్రతిపాదించినది.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా జోక్యం

సోవియట్ యూనియన్ హెచ్చరిక

మాస్కో, జూన్ 9: దక్షిణ వియత్నామ్ అంతర్యుద్ధం పరిస్థితులలో పోరాటం చేయడం అవసరమైనదిగా సోవియట్ యూనియన్, అమెరికాను కోరింది. ఇండోచైనాకు సంబంధించిన 1954 నాటి జెనీవా మహాసభ సభ్యత్వంగల బ్రిటన్‌కు పంపిన ఒక ముసాయిదా సందేశంలో యూనూచన చేయబడ్డట్లు సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ సందేశాన్ని అమెరికాను తీవ్రతర సమస్యలేకాకుండా ఇతరులని సోవియట్ యూనియన్ కోరింది.

కటారీ రాయబార పదవీ స్వీకారం

రంగూన్, జూన్ 9: ఆ సందర్భంలో ప్రసంగిస్తూ అడ్మిరల్ కటారీ బర్మా ఒక గొప్ప పొరుగురాజ్యమే కాకుండా భారత్‌లో మంచి స్నేహం ఉన్నదేశమని, సామాన్య నావికుడైన తనను బర్మాలో భారత ప్రతినిధిగా నియమించటం తనకెంతో గర్వకారణమని అన్నారు.

చారిత్రికంగా ఈ రెండు దేశాల మధ్య సాన్నిహిత్యం ఉన్నదని, అంతర్జాతీయ సమస్యలలో కూడా ఉభయుల వైఖరి స్నేహంగా ఒకటేనని ఆయన తెల్పారు.

తన పదవీకాలంలో ఉభయదేశాల స్నేహ సంబంధాలను మరికొంత పటిష్టం చేయటానికి తీవ్రంగా వృషిచేస్తామని ఆయన చెప్పారు.

సారాతో చేసిన పానీయం త్రాగి అరుగురి మృతి

భువనేశ్వర్, జూన్ 8: 'టించర్ జింజర్' అనే సారాతో తయారుచేయబడే పానీయాన్ని త్రాగి ఇక్కడ నిన్న, నేడు మొత్తం ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలియచేశారు.

వీరిలో ముగ్గురిని శనివారంనాడు ఆసుపత్రిలో అన్నత్రికి తీసుకునివచ్చారు. వారు నిన్న మరణించారు. మిగతా ముగ్గురు నేడు మరణించారు.

పోలీసులు నేటి ఉదయం ఇక్కడ కొన్ని మందుల షాపులపై దాడిచేశారు. వారిదర్యాప్తు ఇంకా సాగుతున్నది.

ఖుర్జాలో 20 మందికి గాయాలు

ఖుర్జా, జూన్ 7: తన ప్రియతమ నాయకుడు స్వర్గీయ నెహ్రూకు అంతిమ శ్రద్ధాంజలి సమర్పించడానికి ఖుర్జా రైల్వేస్టేషన్ సమీపంలోని ఒక ఇంటి మీద చేరిన జనంలో 20 మంది, ఆ ఇంటి కప్పు కూలిపోవటంతో గాయపడ్డారు. నెహ్రూ అస్థి పాత్రను తెస్తున్న ప్రత్యేక రైలు అక్కడి కి కొద్ది క్షణాలు తరువాత వచ్చింది. ఈ ప్రమాదం సంభవించింది.

నెహ్రూ మృతికి సాహిత్య సంస్థల సంతాపం

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

హైదరాబాదు, జూన్ 9: 'భారతదేశం క్లిష్ట పరిస్థితులలో ఉండగా మన నాయకుడు అస్తమించడం మన దురదృష్టం. ఆయన నిజమైన మానవతా శీలమున్నవారు పొటుపడినారు. వారి పక్షపాతరహితమును అనుసరించడమే వారిపట్ల మనమన్ని గౌరవమునకు సదర్థం' అని ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు శ్రీ నూకల నరోత్తమరెడ్డి నిన్న సాయంత్రం నెహ్రూ స్మారకదినోత్సవ సందర్భమున సాహిత్య సంస్థల పక్షాన జరిగిన సంతాప సభకు అధ్యక్షతవహిస్తూ తెల్పారు. డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ఉదార చరిత్రగల నెహ్రూ కుటుంబం అను లోకానికి ఈ మహోదాత్తుడు అనుకున్నందని, దేశమే తాను, తానే దేశమని భావించుకుని త్యాగం బహళ్ళు దేశీయులు స్వేచ్ఛకు వారు పాటుపడ్డారని, ఆయన ఆత్మకు శాంతికి కలగాలని తెల్పారు. శ్రీ, ఇందుర్తి లక్ష్మీరంజనం అయిన మహాయోగి పుంగవుడని ఆయన వదిలివెళ్లిన పనిని పూరి చేసి ఆయనకు అర్పిన అనుచారులమని ముందుకు చేసుకోవాలన్నారు. శ్రీయుతులు కవ్వగంటి లక్ష్మణశాస్త్రి, బాయి భీమన్న, అరిపిరాల విశ్వం, బెల్లంకొండ సంపత్కుమార శాస్త్రి, కారయణ రెడ్డి ప్రభృతులు సంస్కృతి, ఆంధ్ర భాషల్లో నెహ్రూ సేవలకు నివాళి జరుపుతూ సమర్పించారు. అధ్యక్షులు సంతాప తీర్మానమును ప్రవేశపెట్టిన మీదట సభ్యులు నిలుచుండి తమ సంతాపాన్ని బహిరంగా ప్రకటించారు. అనంతరం సంగీత కళాశాల కేంద్ర ప్రదర్శనశాలలో నెహ్రూ అంతిమయాత్ర చిత్రాన్ని చూపించారు.

శ్రీ నెహ్రూకు సంతాపం

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

కాకినాడ, జూన్ 9: కీ. శే. నెహ్రూ సంస్మరణార్థం ఈ సాయంత్రం ఇక్కడ జరిగిన సభలో పాల్గొని ప్రసంగించిన శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ కాకాని వెంకటరత్నం,